RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 295 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

మంగళవారం 2 జూలై 2024

## పేదలప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే

# నిజమైన సంక్షేమం.!



- -మాటిచ్చినట్లుగానే తొలి నెల నుంచే పింఛన్లు పెంచి పంపిణీ.
- -ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకుగా ఉంటా....మీ జీవితాలు మారుస్తా.!
- -సంక్షేమం అంటే కేవలం డబ్బులు ఇవ్వడం కాదు... జీవన ప్రమాణాలు పెంచడం.
- -మళ్లీ 1995 నాటి సీఎంను చూస్తారు... అధికారులు కూడా కొత్త పాలనకు అలవాటు పడాలి.
- -చిత్తుచిత్తుగా ఓడినా వైసీపీ ఇంకా తన ఫేక్ ప్రచారాలనే నమ్ముకుంది.
- -ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.



**ఆంధ్ర ప్రగతి మంగళగిరి/పెనుమాక జూలై 01:**

రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పండుగ వచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఒకే నెలలో పెన్షన్లకు రూ.4,408 కోట్లు ఖర్చు చేయడం చారిత్రాత్మకమని, ఇంతకంటే శుభదినం మరొకటి లేదని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం, పెనుమాకలోని ఎస్టీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే లబ్ధిదారులకు పింఛను అందించారు. లబ్ధిదారుడు బాణావత్ పాములు నాయక్ కుటుంబానికి మొదటగా పెన్షన్ అందించారు. నాయక్ కూతురు ఇస్లావతి బాయికి వితంతు పెన్షన్, పాములు నాయక్ కు వృద్ధ్యాప్య పెన్షన్, భార్య సీతా బాయికి రాజధాని పరిధిలో భూమిలేని వారికి ఇచ్చే వ్యవసాయ కూలీ పెన్షన్ ను అందించారు. అనంతరం నాయక్ కుటుంబ సభ్యులతో కాసేపు సీఎం ముచ్చటించారు. నాయక్ ఇల్లు లేదని సీఎంతో చెప్పగా తక్షణమే ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపి...ఇంటి నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని వెంటనే అధికారులను ఆదేశించారు. ఎస్టీ వాడలోనే తిరిగి స్థానికుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మసీదు సెంటరులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులు, ప్రజలతో సీఎం చంద్రబాబు ముచ్చటించారు.

మిగతా 2లో

## నాలుగునరేళ్ల తర్వాత సరిగ్గా ఒకటో తేదీనే జీతాలు.. ఆశ్చర్యంలో ఉద్యోగులు.!

2లో

- -ఒకటో తేదీ వచ్చిందంటే చాలు ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దారులు.. జీతాల కోసం ఎదురు చూపులు చూసేవారు.
- -జీతాలు ఎప్పుడు పడతాయా అంటూ పడిగాపులు కాసేవారు.
- -ఎంతగా ఎదురు చూసినప్పటికీ వారి ఆశ నిరాశే ఎదురయ్యేది.
- -అయితే ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

## మాది కక్ష్య సాధింపుల ప్రభుత్వం కాదు...

# ప్రజల ఆకాంక్షలు సాధించే ప్రభుత్వం.!

- -100 శాతం గ్రామాలకు నీరు అందించిన రాష్ట్రం చేయడమే మా ముందున్న లక్ష్యం.
- - గత పాలకులు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకుండా కేంద్ర నిధులు వదిలేశారు.
- -రుషికొండ రాజప్రాసాదం డబ్బులతో ఓ జిల్లాను అభివృద్ధి చేయొచ్చు.
- -పంచాయతీరాజ్ శాఖలో అప్పులు చూసి... జీతం వద్దని చెప్పేశాను.
- -ప్రభుత్వ సిబ్బందితో సక్రమంగా పింఛన్ల పంపిణీ చేసి చూపించాం.
- -నాశనం అయిన వ్యవస్థలను బలోపేతం చేయడంపైనే దృష్టి.
- -పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

2లో



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు లేఖ.!





ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 01:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను లేఖలో ప్రస్తావించారు. విభజన హామీల పరిష్కారానికి కలిసి చర్చించుకుందామని ఈ సందర్భంగా కోరారు. విభజన జరిగి పదేళ్లు దాటినా కొన్ని అంశాలు ఇంకా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. పరస్పర సహకారం.. తెలుగు ప్రజల అభ్యున్నతికి తోడ్పడుతుందని లేఖలో తెలిపారు. ఈనెల 6న ముఖాముఖి కలిసి చర్చించుకుందామని చంద్రబాబు లేఖలో ప్రతిపాదించారు. ఉమ్మడి అంశాలను సామరస్య పరిష్కారానికి ఎదురు చూస్తున్నట్లు చంద్రబాబు లేఖలో వెల్లడించారు.

## ఏపీ టెట్ నోటిఫికేషన్ విడుదల

### - జులై 2 నుంచి ఓపెన్‌కానున్న వెబ్‌సైట్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 01:
ఏపీలో 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించనున్న తరుణంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ అధికారులు సోమవారం రాత్రి టెట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆన్‌లైన్ విధానంలో జరగనున్న ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలను **cse.ap.gov.in** వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని సూచించారు. మరోవైపు, మెగా డీఎస్సీకి వచ్చే వారం ప్రత్యేక ప్రకటన విడుదల చేయనున్నారు. డీఎస్సీలో టెట్‌కు 20శాతం వెయిటేజీ ఉన్న విషయం తెలిసిందే. నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులెటిన్, షెడ్యూల్, సిలబస్‌తో పాటు ఆన్‌లైన్‌లో జరిగే ఈ పరీక్షపై అభ్యర్థులకు తగిన సూచనలు, విధివిధానాలను ఖరారు చేసినట్లు పేర్కొంది.

AP - TET



అమరావతి నిర్మాణానికి పించన్ సొమ్ము 10వేలు విరాళంగా ఇచ్చిన దివ్యాంగుడు ముకేష్.

4లో

# పేదలప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమం.!

*(మొదటి పేజీ తరువాయి)*

"మీ అందరి దయ, ఆశీస్సులతో 4వ సారి సీఎంగా ప్రమాణస్వీకారం చేశాను. టీడీపీని ఆదరించిన గ్రామంలో పెన్షన్ కార్యక్రమాన్ని ప్రారంభించాం. మంగళగిరిలో గత ఎన్నికల్లో లోకేష్ ఓటమి చెందారు...అయినా పట్టు వదలకుండా మళ్లీ ఇదే నియోజకవర్గంలో పట్టు సాధించి మీ అభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచారు. గాజువాక, భీమిలి తర్వాత భారీ మెజారిటీ వచ్చిన నియోజకవర్గం మంగళగిరి. మిమ్మల్ని గౌరవించే బాధ్యత మాపై ఉంది. నేను 10 ఎన్నికలు చూశాను...ఎప్పుడూ చూడని విజయం మాకు దక్కింది. గత ఐదేళ్లలో ఇలా సంతోషంగా కూర్చొని మాట్లాడుకుంది ఒక్క రోజు కూడా లేదు. పోలీసులు ఎప్పుడు గోడ దూకి వస్తారో తెలీదు. భయంకర వాతావరణంలో ప్రజలు, నాయకులు బతికారు. ప్రజాస్వామ్యంలో న్యాయ నిర్ణేతలు ప్రజలే. ఐదేళ్లు అణచివేతకు గురయ్యారు...అలాంటి వేల మంది నన్ను కలవడానికి వస్తున్నారు. నాకు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారు. ప్రజలకు మాపై చాలా ఆశలు ఉన్నాయి. కానీ అన్నీ రాత్రికి రాత్రే జరిగిపోవు. రాష్ట్రానికి ఎంత అప్పు ఉందో అర్థం కావడం లేదు. పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టాలంటే భయపడుతున్నారు. ఐదేళ్ల వికృత చేష్టలతో రాష్ట్ర బ్రాండ్ దెబ్బతీశారు. గత సీఎం ఎక్కడికి వెళ్లినా పరదాలు కట్టుకుని వెళ్లారు. మురికి కాల్వ కూడా కనబడకుండా తెరలు కట్టారు...సమస్యలు దాస్తేదాగవు.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

"ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. సచివాలయ సిబ్బందితో పెన్షన్లు పంచాలని చెపితే నాటి ప్రభుత్వం కుదరదని చెప్పింది. పంపిణీ చేయించడం చేతకాకపోతే ఇంటికి వెళ్లాలని చెప్పాను. వృద్ధులను సచివాలయాల చుట్టూ తిప్పి 33 మంది ప్రాణాలు తీశారు. ఇంటింటికీ పెన్షన్ ఇవ్వాలని మేము పోరాడినా వినలేదు. అందుకే ఇప్పుడు 1.20 లక్షల మంది సచివాలయ సిబ్బందితో పెన్షన్లు అందిస్తున్నాం. గత పాలకులు నోరిప్పితే అబద్ధాలు చెప్తున్నారు. ఐదేళ్ల పాటు అబద్ధాలు చెప్పి బతికారు. నేను, పవన్ ఎన్నికల ముందు జట్టు కట్టడానికి కారణం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని. తర్వాత బీజేపీతో కలిసి రాష్ట్ర ప్రయోజనాలు ఆశించాం. ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలవాలన్న ఆలోచనతో ముందుకు వెళ్లాం. నా చరిత్రలో ఎన్నో ఎన్నికలు చూశాను కానీ...ఇంతటి ఫలితాలు ఎప్పుడూ రాలేదు. మేము సేవకులుగా ఉంటాం తప్ప పెత్తందారులుగా ఉండేవాళ్లం కాదు. మీరు మాకు ఇచ్చింది అధికారం కాదు....బాధ్యత.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు."దేశంలోనే మొదటి సారి పెన్షన్ ను ప్రారంభించింది ఎన్టీఆర్. రూ.35లతో ప్రారంభించారు...తర్వాత దాన్ని నేను రూ.75లు చేశాను. 2014 వరకు రూ.200 మాత్రమే ఉండేది...అధికారంలోకి రాగానే రూ.1000కి పెంచి, తర్వాత రూ.2000 చేశాను. ఇప్పుడు రూ.3 వేలు ఉన్నదాన్ని రూ.4 వేలకు పెంచాను. రూ.4 వేల పెన్షన్ లో రూ.2,875లను ఒక్క తెలుగుదేశం పార్టీనే పెంచింది. పేదలకు ఇచ్చే పెన్షన్ లో టీడీపీ హయంలో పెంచిందే ఎక్కువ అని చెప్పడానికి గర్వపడుతున్నా. పెనుమాకలో 2,595 మంది వివిధ రకాల పెన్షన్ తీసుకుంటున్నారు. వీరికి ఒక నెల పెన్షన్ కు గతంలో రూ.1.06 కోట్లు ఖర్చు అవుతుంది. ఈ నెల పెన్షన్ కు రూ.1.20 కోట్లకు పైగా ఖర్చు అవుతుంది. గుంటూరు జిల్లా మొత్తం 2,61,588 మందికి పెన్షన్లు ఇస్తున్నాం. వీరికి నెలకు ఇంతక ముందు వరకూ రూ.81 కోట్లు ఖర్చు అవుతుంది..కానీ ఈ నెలలో రూ.111 కోట్లకు పైగా ఖర్చు అవుతుంది. రాష్ట్రంలో 28 వర్గాల వారికి 65.31 లక్షల మందికి పెన్షన్లను అందిస్తున్నాం. పెన్షన్లకు ఇది వరకు నెలకు రూ.1,938 కోట్లు ఖర్చు చేస్తే...ఇప్పుడు దానికి అదనంగా రూ.819 కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిల కలిపి రూ.1650 కోట్లు అదనంగా చెల్లించాం. ఈ ఒక్క నెలలోనే పేదలకు పెన్షన్ల కింద ఇస్తున్నది రూ.4,408 కోట్లు. ఇంతకంటే శుభదినం మరొకటి లేదు." అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

"బానావత్ రాములు నాయక్ ఇంటికి వెళ్లి వృద్ధాప్య పెన్షన్ కింద రూ.4 వేలు అందించా. ఆయన భార్య సీతాబాయికి సీఆర్డీయే పరిధిలో భూమిలేని వారికి అందించే జాబితా కింద రూ.5 వేలు పెన్షన్ అందించాం. ఆయన కూతురు ఐలావత్ సాయిబాయికి వితంతు పెన్షన్ కింద రూ.4 వేలు అందించాం. వీరికి మూడు నెలల బకాయిలతో కలిపి అందించాం. బీదవారైన రాములు నాయక్ కుటుంబం పూరింట్లో ఉంటోంది. కౌలుకు భూమి సాగు చేస్తే రూ.8 లక్షల నష్టపోయారు. వారి పరిస్థితి చూడగానే చాలా బాధేసింది. ప్రభుత్వం తరపున ఇల్లు కట్టిస్తానని మాటిచ్చాను. ఇలాంటి వారు రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. పేదలను ఆదుకోవడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇకపై ఏడాదికి రూ.33,100 కోట్లు పెన్షన్ లబ్ధిదారులకు ఖర్చు చేయబోతున్నాం. రాబోయే ఐదేళ్లలో రూ.1,65,500 కోట్లు పెన్షన్ల కింద పేదలకు ఖర్చు పెట్టబోతున్నాం. పేదలను ఆదుకునేందుకు ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం భగవంతుడు నాకు ఇచ్చిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా." అని సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు.

"పరిపాలనలో మేము కష్టపడైనా సరే సంపద సృష్టించి ఆదాయం పెంచుతాం. పెరిగిన ఆదాయాన్ని పేదలకు ఖర్చు చేస్తాం. దీని ద్వారా పేదరికం లేని సమాజాన్ని తీసుకొస్తాం. ఒక హామీ ఇస్తే అమలు చేయాలంటే సుమారు ఐదారు నెలలు పడుతుంది. కానీ ప్రభుత్వం ఏర్పడిన 26 రోజుల్లోనే ఇచ్చిన హామీలు అమలు చేసి బకాయిలతో సహా అందించాం. దివ్యాంగులకు గత ప్రభుత్వం పెన్షన్ పెంచకుండా రూ.3 వేల వద్దే నిలిపేసింది. అందుకే వారికి ఇప్పుడు రూ.6 వేలకు పెంచాం. పూర్తిగా నడవలేని స్థితిలో ఉండే వారికి రూ.5 వేల నుండి రూ.15 వేలకు పెంచాం. కిడ్నీ, గుండె సమస్య, తలసేమియాతో బాధపడేవారికి రూ.10 వేలు అందిస్తున్నాం. సంక్షేమ పథకాలు అందించామని గొప్పలు చెప్పుకోవడం కాదు..ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకురావాలి. జీవన ప్రమాణాలు పెంచడానికి మొదటి అడుగు వేశాం. సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్లు అని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన స్ఫూర్తితో పేదల జీవితాలు మార్చడంపై శ్రద్ధ పెట్టాం. ఆర్థిక అసమానతలు తగ్గించే వ్యవస్థకు రూపకల్పన చేస్తాం. ప్రభుత్వం ఆర్థికంగా దివాలా తీసింది...ఎంత అప్పులున్నాయో తెలియడం లేదు. అయినా పేదలను ఆదుకునేందుకు ముందడుగు వేశాం. రూ.4 వేల పెన్షన్ వచ్చే వారికి యేడాదికి రూ.48 వేలు వస్తుంది. రూ.6 వేలు వచ్చే వారికి రూ.72 వేలు వస్తుంది. మీకు ఎకరా మాగాని ఉంటే కౌలు రూ.15 వేలు, మెట్ట భూమికి ఎకరాకు రూ.5 వేలు కౌలు ఉంటుంది. కానీ మూడు ఎకరాల మాగానికి వచ్చే కౌలుకు సమానంగా మన ప్రభుత్వం పెన్షన్ సొమ్మును ఇస్తోంది. 10 ఎకరాల మెట్ట భూమికి వచ్చే కౌలుకు సమానంగా మన ప్రభుత్వం పెన్షన్ సొమ్మును అందిస్తోంది. అనారోగ్యంతో మంచానికే పరిమితమైన వారికి ఇంటి మనుషులు చాకిరీ చేయాల్సి ఉంటుంది. ఆదుకోవడానికి ఇబ్బంది పడతారు...అందుకే వారికి రూ.5 వేల నుండి రూ.15 వేలకు పెంచడం మా ప్రభుత్వానికి ఉన్న మానవత్వానిరి నిదర్శనం. ప్రతి కుటుంబానికి పెద్దకొడుకుగా ఉంటా...సంక్షేమంలో ఇది మొదటి అడుగు మాత్రమే." అని సీఎం చంద్రబాబు అన్నారు.

"ప్రకాశం బ్యారేజీకి నీళ్లు వస్తున్నాయంటే కారణం పట్టిసీమ. పోలవరం పూర్తైతే ప్రతి ఎకరాకు నీళ్లు వస్తాయి. అమరావతిని కూడా గత పాలకులు ఏ గతి పట్టించారో మీకు తెలుసు. అమరావతి పూర్తైతే ప్రతి ఒక్కరికీ ఉపాధి దొరుకుతుంది. తవ్వుతున్న కొద్దీ నాటి ప్రభుత్వ తప్పులు అప్పులు బయటపడుతున్నాయి. వృద్ధులు, వికలాంగులు, గీత కార్మికులు, చేనేత, మత్స్యకార, ఒంటరి మహిళలు, హిజ్రాలు, డప్పుకళాకారులకు పెన్షన్ పెంచాం. విభిన్న ప్రతిభావంతులకు చేయూత ఇవ్వడం సమాజం బాధ్యత...అందులో ముందు నేనుంటా. సమాజానికి చేయూతనివ్వడానికి ముందడుగు వేస్తా. పెరుగుతున్న ధరలకు కళ్లెం వేయాల్సి ఉంది. ధరలు తగ్గిస్తే పేద కుటుంబాలకు వెసులుబాటు లభిస్తుంది. ఇంటి సమస్యల వల్ల గతంలో ముసలివాళ్లను భారంగా భావించేవాళ్లు...కానీ ఇప్పుడు నాలుగు రోజులు అదనంగా ఉన్నా పర్వాలేదనుకునే పరిస్థితి వస్తుంది. పెన్షన్ల పంపిణీలో భాగమైన సచివాలయ సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. సచివాలయ సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేతకాదన్న అడ్మినిస్ట్రేషన్ తోనే నేడు పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.

"ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఒకే రోజు 5 హామీలపై సంతకాలు చేశాను. డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంతకం పెట్టాను. రెండో సంతకం ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుపై పెట్టాను. ఈ యాక్ట్ అమల్లోకి వస్తే మీ భూమి మీకు కాకుండా పోయేది. అందుకే రద్దు చేశాం. మూడవ సంతకం పెన్షన్ల అమలుపై చేశాను. నాలుగో సంతకం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై పెట్టాను రూ.5లకే కడుపునిండా అన్నం తినే రోజులు మళ్లీ రాబోతున్నాయి. త్వరలో 183 అన్న క్యాంటీన్లను పెట్టబోతున్నాం..మిగతా చోట్ల కూడా వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తాం. ఐదో సంతకం స్కిల్ సెన్సస్...ఉద్యోగాలు ఉన్నా నైపుణ్యం లేక యువతకు ఉద్యోగాలు రావడం లేదు. నైపుణ్య కేంద్రాలు పెట్టి ఎవరికి ఏ స్కిల్స్ అవసరమో నేర్పిస్తాం. మా ప్రభుత్వానికి మరింత శక్తినిస్తే మరింత సంక్షేమం అందిస్తుంది. మంచి ప్రభుత్వం ఉంటే అందరికీ అండగా ఉండి వెసులుబాటును కల్పిస్తుంది. గత ప్రభుత్వం సరిగా పాలన చేసి ఉంటే ఇప్పుడు ఈ సమస్యలు ఉండేవి కాదు. మాది ప్రజల ప్రభుత్వం...ప్రజా ప్రభుత్వం. నిరంతరం మీ కోసం పని చేస్తాం. నిండు మనసుతో మా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి." అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

"రాజధాని తరలిపోతుందని గతంలో ఇక్కడివారు బాధపడ్డారు...రాజధాని వస్తుందేమోనని విశాఖ వాసులు భయపడ్డారు. వైసీపీ నేతల భూ కబ్జాలు, శాంతిభద్రతలతో భయపడి దుష్టులు దూరంగా ఉండాలని ఉత్తరాంధ్ర వాసులు చిత్తుగా ఓడించారు. అధికారం ఉందని విర్రవీగితే ఏమవుతుందో గత పాలకుడికి పట్టిన గతిని చూస్తే తెలుస్తుంది. మహిళల వ్యక్తిత్వ హననం దెబ్బతినేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. గుంటూరులో రంగనాయకమ్మకు చెందిన శంకర్ విలాస్ లాక్కున్నారు...ఆమె చిన్న షాపు పెట్టుకుంటానన్నా అనుమతి ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో మోసం చేసి వైసీపీ నేతలు లాక్కున్న ఆస్తులన తిరిగి బాధితులకు అప్పగిస్తాం." అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు."పోలవరం ప్రాజెక్టులో భాగమైన డయాఫ్రం వాల్ ను నాడు జర్మన్ కంపెనీ టెక్నాలజీతో కష్టపడి రెండు సీజన్లలోనే నిర్మించాం. కానీ గత ప్రభుత్వం రెండేళ్లపాటు పట్టించుకోకపోవడంతో వరదల వల్ల డయాఫ్రం వాల్, కాఫర్ డ్యాంలు దెబ్బతిన్నాయి. రూ.440 కోట్లతో డయాఫ్రం వాల్ నిర్మిస్తే గత పాలకుల నిర్వాకం వల్ల దెబ్బతింది. కొత్తది మళ్లీ ఇప్పుడు నిర్మించాలంటే రూ.990 కోట్లు ఖర్చు అవుతుంది. దీన్ని పరిశీలించేందుకు ఇప్పుడు విదేశాల నుండి నిపుణులు వస్తున్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో రూ.600 కోట్లు మిగిల్చామని గత పాలకులు చెప్పారు..కానీ జరిగిన నష్టం రూ.70 వేల కోట్లు...అది రూ.లక్షల కోట్లకు కూడా పెరుగుతుంది. దుర్మార్గులు గోదావరిలో పోలవరంను ముంచారు..మళ్లీ ఇప్పుడు అడ్డగోలు వాదనలకు దిగుతున్నారు." అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు."ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ లో నేను హైటెక్ సిటీ నిర్మిస్తే దాన్ని రాజశేఖర్ రెడ్డి కొనసాగించారు. రెండు మూడు ప్రాజెక్టులు తప్ప అన్నింటినీ రాజశేఖర్ రెడ్డి కొనసాగించారు. ఏపీలో రాజధాని అమరావతికి రైతులు భూములిచ్చారు..దానికి ప్రతిఫలం కేవలం కౌలు మాత్రమే ఇచ్చాం. అయినా అక్రమాలు జరిగాయని ముద్ర వేశారు. ఇల్లు కట్టుకోవడానికి నేను కూడా స్థలం వెతుక్కుంటుంటే భూ అక్రమాలు చేశానని కేసులు పెట్టారు. పిచ్చోడికి ఎవరిపై కోపం ఉంటుందో తెలీదు. అందుకే విధ్వంసం సృష్టించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన పరపతి ఢిల్లీలో కూడా ఉపయోగపడుతుంది. కులమతాలకు అతీతంగా సమర్థవంతమైన పాలన కావాలని ఆలోచించాలి. గత ప్రభుత్వంలో ఏ రోజైనా బయటకు వచ్చి ప్రజలతో ఒక్క సారైనా మాట్లాడారా.?" అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

"దళిత కుటుంబానికి చెందిన, గత ప్రభుత్వంలో బాధిత మహిళగా ఉన్న వంగలపూడి అనితను హోంమంత్రిని చేశాం. ఆడబిడ్డల జోలికి ఎవరొచ్చినా...మదంతో ప్రవర్తిస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఎవరు అత్యాచారాలకు పాల్పడ్డా అదే చివరి రోజు అవుతుంది. పాలన ప్రారంభమైంది ఈ మధ్యనే కాబట్టి ఇప్పటిదాకా మర్యాదగా చెప్పా. మద్యం, గంజాయి మత్తులో ఏదిపడితే అది చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఆడబిడ్డలకు అన్యాయం జరిగిందని తెలిస్తే....తప్పు చేసిన వారిని ఎవర్నీ వదిలిపెట్టను." అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

"నేను వెళ్లేదారుల్లో పరదాలు కట్టినట్లు మళ్లీ కనబడితే సస్పెండ్ చేస్తా. అధికారులు కూడా పాతరోజులు మర్చిపోయి కొత్త రోజుల్లోకి రావాలి. కొత్త శకానికి...కొత్త పాలనకు అందరూ అలవాటు పడాలి. పరదాలు కట్టాలన్న ఆలోచన వస్తే ఇక షాక్ ట్రీట్ మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా. చెప్పిన దాని ప్రకారం నడుచుకోకపోతే మళ్లీ 1995 నాటి సీఎంను చూస్తారు. తప్పు చేస్తే ఎవర్నీ వదలను. ఎప్పుడూ జరగని అభివృద్ధిని మంగళగిరి నియోజకవర్గంలో చేసి చూపిస్తాం. రోడ్లు వేసేటప్పుడు ఎవరికైనా ఇబ్బందులు ఉంటే మాతో చెప్పండి..కోర్టులకు వెళితే పనులు ఆలస్యమవుతాయి. మా ప్రభుత్వం నిరంతరం మీ కోసమే ఆలోచిస్తుంది. రాష్ట్రంలో మంచి కార్యక్రమాలు అమలు చేయడానికి...పేదరికం లేని సమాజానికి పెనుమాక నుండే సంకల్పం తీసుకుంటున్నాం. నేను అందరి వాడిని...ఏ ఒక్కరి వాడిని కాదు. మీ గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించడానికి పనిచేస్తా. కొన ఊపిరి వరకూ ప్రజల కోసమే పోరాడుతా." అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కొండపల్లి శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మాది కక్ష్య సాధింపుల ప్రభుత్వం కాదు...

ఆంధ్ర ప్రగతి పిఠాపురం జులై 01: 'రాష్ట్రాభివృద్ధి... ప్రజా సంక్షేమం కోసం నేను బలమైన సంకల్పంతో ఎన్నికలకు వచ్చాను. ప్రజలంతా జనసేనను వంద శాతం విశ్వసించారు. వందకు వంద స్ట్రయిక్ రేటు ఇవ్వాలని కోరితే, ప్రజలంతా నిండు మనసుతో ఆశీర్వదించారు. ఇప్పుడు పాలనలోనూ అదే బలమైన సంకల్పాన్ని చేసుకుంటున్నాను. 100 శాతం గ్రామాలకు పూర్తిస్థాయి రక్షిత మంచినీటి పథకం అమలైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేయాలి. ప్రతి గ్రామం గొంతు తడవాలి.. ప్రతి ఇంటికి లోటు లేకుండా నీరు అందాలి. కాలుష్యపు నీరు లేకుండా ప్రజలందరి ఆరోగ్యానికి భరోసా ఇవ్వాలి అన్నదే లక్ష్యమ'ని ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. మొన్నటి వరకు ఎన్నికల సమయంలో విమర్శలు, ప్రతివిమర్శలు అయిపోయాయి. ఇప్పుడు పూర్తిగా పాలనపారమైన సవాళ్లను అధిగమించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం వ్యవస్థలను పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసిందనీ, వాటిని గాడిలోపెట్టేందుకు పూర్తి స్థాయిలో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రూ.3 వేల పింఛనును రూ.4 వేలు చేశారు. ఏప్రిల్ నుంచి అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు గత మూడు నెలలకు సంబధించిన రూ.3 వేలు కలిపి మొత్తంగా రూ.7 వేలు పింఛను ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలుకి చెందిన దివ్యాంగురాలు శ్రీమతి మేడిశెట్టి నాగమణి కి మొదటి పింఛను అందించారు. అనంతరం పింఛనుదారులతో స్వయంగా మాట్లాడి వారి సాదకబాధకాలు తెలుసుకున్నారు. కేంద్ర జల్ జీవన్ మిషన్ పథకం నిధులు కావల్సినన్ని ఉన్నాయి. ప్రతి ఇంటికీ తాగునీరు ఇవ్వాలనే ఆశయంతో జల్ జీవన్ మిషన్ పథకం ఉంటే, దాన్ని గత రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోలేకపోయింది. గోదావరి పక్కనే ఉన్నా తాగునీరు సరిగా లేని చాలా గ్రామాలున్నాయి. కొల్లేరు సరస్సు చెంతనే ఉన్నా మంచి నీరు దొరకని కైకలూరు వంటి ప్రాంతాలున్నాయి. కేంద్ర పథకాన్ని ఉపయోగించుకొని దాహార్తి తీర్చాల్సిన ప్రభుత్వం ఆ నిధులను తెచ్చుకోవడంలో వెనుకబడింది. కేంద్ర పథకాలకు రాష్ట్రం కూడా తగినంత మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వాలనే నిబంధన ఉంటుంది. ఒక్కో పథకానికి ఒక్కోలా ఆ గ్రాంటు ఉంటుంది. దాన్ని గత ప్రభుత్వం ఇవ్వక వేల కోట్ల రూపాయల నిధులు వెనక్కు వెళ్లిపోయాయి. రూ.200 కోట్లు, రూ.400 కోట్లు ఇస్తే, వేయి కోట్లు వచ్చే అవకాశం ఉన్నా దాన్ని గత ప్రభుత్వం పట్టించుకోక కేంద్ర నిధులన్నీ ప్రజలకు అందకుండాపోయాయి. వివిధ కేంద్ర పథకాలకు రావల్సిన నిధులను గత ప్రభుత్వం చాలా వరకు తీసుకోలేకపోయింది. జవాబుదారీ పాలన అందిస్తాం

పాలన చేతికొచ్చింది అద్భుతాలు జరిగిపోతాయి అని చెప్పలేను కానీ.. ప్రభుత్వంలో ఏ జరుగుతుందో సామాన్యుడికి అర్థం అయ్యేలా పాలన ఉంటుంది. పూర్తిగా గాడి తప్పిన వ్యవస్థలకు జీవం పోయాలి. పాలనలో జరుగుతున్న వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తాం. వారికి జవాబుదారీ పాలన అందిస్తాం. మంచినీరు, పారిశుద్ధ్యం లేని గ్రామాలను తీర్చిదిద్దడానికి మొదటి ప్రాధాన్యం ఇస్తాను. దీనికోసం పిఠాపురంలోనే మొదటి మోడల్ గ్రామాన్ని తీర్చిదిద్దుతాం. భారతదేశంలోనే మోడల్ నియోజకవర్గంగా పిఠాపురాన్ని నిలపాలనేదే నా కోరిక. దీనికి పూర్తిస్థాయిలో పనిచేస్తాను. పరిశ్రమలు, ఉపాధి కల్పన కోసం ఎన్.ఆర్.ఐలతోనూ మాట్లాడుతున్నాను. నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తి ఫోకస్ తో పని చేస్తాను.వాలంటీర్లు లేకపోతే పనులు కావు అన్నారు

నేను, శ్రీ చంద్రబాబు మాట్లాడుకుంటున్నపుడు రాష్ట్రంలో మొదట వ్యవస్థలను బలోపేతం చేయాలని సమష్టిగా అనుకున్నాం. ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కాకినాడలో వరుస తనిఖీలు చేస్తున్నపుడు బయటపడుతున్న అక్రమ రేషన్ బియ్యం వైసీపీ మాఫియా ఎంత బలంగా ఉందో చాటిచెబుతోంది. నేను ఎన్నికలప్పుడు కాకినాడ మాఫియా గురించి చెప్పాను. ఇప్పుడు తనిఖీల్లో భాగంగా వేల మెట్రిక్ టన్నుల అక్రమ రేషన్ బియ్యం బయటపడుతుంటే ప్రజలు కళ్లారా చూస్తున్నారు. రేషన్ బియ్యం కోసం ప్రభుత్వం రూ.39లు రాయితీ భరిస్తోంది. ఆ సొమ్ము ప్రజలది. దాన్ని మాఫియా కొల్లగొడుతోంది. ప్రజాధనం ఎంత కొల్లగొట్టిందో శ్రీ మనోహర్ గారి పరిశీలనలో బహిర్గతం అవడం విస్తుగొలిపింది. ఇక కడపలో బైరైటీస్ గనులన్నీ గుల్ల చేసేశారు. అసలు కనివినీ ఎరుగని స్థాయిలో విధ్వంసం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులకు బాధ్యులకు శిక్ష పడాలి. అధికారులు కూడా అర్థం చేసుకోవాలి. మాది సాధింపుల ప్రభుత్వం కాదు. ప్రజల ఆకాంక్షలు సాధించే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను ప్రజలకు తెలియజెప్పాలి. ఆ బాధ్యత కూటమి ప్రభుత్వం మీద ఉంది. ప్రతీ రూపాయికీ సమాధానం చెప్పాలి. నేను సినిమాల్లో వచ్చిన రెమ్యునరేషన్ అకౌంట్లను ఎప్పుడూ క్షుణ్ణంగా చూడలేదు. పన్ను ఎంత కట్టాలి..? ఎక్కడ సంతకం పెట్టాలి అని అడిగి ముగించేవాడిని. పాలనలోకి వచ్చాక ప్రజా ఖజానా నుంచి ఎంత మేర ప్రజాధనం వినియోగం అయింది.. పక్కదారి పట్టించారు... దుర్వినియోగం అనే అన్ని అంశాలను అధికారులు చెబుతుంటే గంటలకు గంటలు వాటిని పరిశీలిస్తున్నాను. వింటున్నాను. నాకున్న సందేహాలను మళ్లీ తీర్చాలని అధికారులను అడుగుతున్నాను. అధికారులు కూడా నన్ను వేరుగా అనుకోవద్దు. కచ్చితంగా ప్రజలకు చెందిన ప్రతి రూపాయికి సరైన సమాధానం చెప్పాలనే కాంక్షతోనే నేను ప్రతి విషయాన్ని తెలుసుకుంటున్నాను. రోడ్లు వేయాలని చూస్తే నిధులేవీ లేకుండా మొత్తం ఊడ్చేశారు. దీనిపై ప్రజలకు నిజానిజాలు తెలియజేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరూ గర్వించేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలన్నదే మా లక్ష్యం. నేను రెండు తరాల భవిష్యత్తు కోసం పనిచేస్తాను. రాష్ట్ర అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు వెళతాను. రేపటి తరాలకు భరోసానిచ్చేలా బాటలు వేస్తాను" అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ, కాకినాడ జిల్లా కలెక్టరు శ్రీ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ, పిఠాపురం నియోజక వర్గం జనసేన సమన్వయకర్త శ్రీమర్రెడ్డి శ్రీనివాసరావు, పిఠాపురం బీజేపీ ఇంఛార్జి శ్రీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగునరేళ్ల తర్వాత సరిగ్గా ఒకటో తేదీనే జీతాలు.. ఆశ్చర్యంలో ఉద్యోగులు.


ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 01: ఒకటో తేదీ వచ్చిందంటే చాలు ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు జీతాల కోసం ఎదురు చూపులు చూసేవారు. జీతాలు ఎప్పుడు పడతాయో అంటూ పడిగాపులు కాసేవారు. ఎంతగా ఎదురు చూసినప్పటికీ వారికి నిరాశే ఎదురయ్యేది. గత నాలుగున్నరేళు ్గా ఉద్యోగులు ఇదే పరిస్థితిని చవిచూశారు. అయితే వ్యవస్థలను గాడిన పెట్టడంపై దృష్టిసారించిన సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఏపీ ఉద్యోగులకు ఉపశమనం కల్పించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై చంద్రబాబు దృష్టి సారించారు. అందులో భాగంగా 1న తారీఖున జీతాలు పడతాయా? లేదా? అనే సందేహాలన్నింటికి కూడా సీఎం చెక్ పెట్టేశారు. మొత్తానికి సరిగ్గా ఒకటో తేదీనే (జులై 1) ఉద్యోగుల అందరి ఖాతాల్లోకి జీతాలు జమ కావడంతో ఆశ్చర్యపోవడం ఉద్యోగుల వంతైంది.దాదాపు నాలుగున్నర సంవత్సరాల తర్వాత ఒకటో తేదీన జీతాలు పడ్డాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి అకౌంట్లలో శాలరీలు జమ అవుతున్నాయి. రిజర్వ్ బ్యాంకు నుంచి బ్యాచ్ నెంబర్ల వారీగా జీతాలు పడుతుండటంతో ఉద్యోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో నెలల తర్వాత ఒకటో తేదీనే జీతాలు జమ అయినట్లు మొబైల్స్‌కు బ్యాంక్ మెసేజ్‌లు వస్తున్నాయని చెబుతున్నారు. ఇక సాయంత్రానికి పెన్షన్లు కూడా పూర్తి స్థాయిలో పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే సీఎఫ్.ఎం.యస్‌లో గ్రీన్ ఛానల్‌లో పెన్షన్ బిల్లులు పెట్టారు.నెలకు ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల కోసం రూ.5500 కోట్ల రూపాయలు నిధులు కావాల్సి ఉంటుందరి. ఈ మొత్తం లేక నాలుగున్నర సంవత్సరాల నుంచి ఉద్యోగులను వైసీపీ ప్రభుత్వం ముప్పు తిప్పులు పెట్టిన పరిస్థితి. అయితే అధికారంలోకి వచ్చిన 17 రోజుల్లోనే ఆర్థిక శాఖపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. సామాజిక భద్రతా పెన్షన్లకు రూ.4వేల కోట్లు సర్దుబాటు చేసింది. మరోవైపు ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు కూడా రేపటిలోగా ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. చంద్రబాబు ఆదేశాలతో ఒకటో తేదీ ఉదయం నుంచి జీతాలు చెల్లింపు ప్రారంభం అయ్యాయి. సరిగ్గా ఒకటో తేదీన జీతాలు పడటంతో ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 2 జూలై 2024

# పండగ వాతావరణం లో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ.!

-ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనములు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 01:**
నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పెంచిన పింఛన్లను పండుగ వాతావరణంలో పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని 10వ వార్డులోని కల్పనా సెంటర్, బైరమల్ వీధి, ఫరూక్ నగర్ లలో తెల్లవారుజామున 6 గంటలకే ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వమన్నారు. పింఛన్ పంపిణీ సమయంలో లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపించిందన్నారు. గతంలో 3000 రూపాయలు ఉన్న పింఛన్ల ని 4000 రూపాయలు పెంచడంతోపాటు ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి మూడు నెలల బకాయిల అరియర్స్ తో కలిపి మొత్తం 7000 రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. గత ప్రభుత్వంలో 2000 రూపాయలు ఉన్న పింఛన్ ని మూడు వేల రూపాయలు పెంచుతూ ఐదు సంవత్సరాలు కాలం గడిపారని... ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్నికల ముందు చెప్పిన మాట ప్రకారం 3000 రూపాయలు పింఛన్ ని 4000 రూపాయలకు పెంచి పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నంద్యాల పట్టణంలోని అన్ని వార్డులు, గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు భవనములు, మౌలిక సదుపాయాల, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. బనగానపల్లె పట్టణంలోని తెలుగుపేట వీధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వితంతు, వృద్ధాప్య, వికలాంగుల వివిధ 11 కేటగిరీలకు చెందిన పింఛన్లను 3000 నుంచి 4000, కిడ్నీ మరియు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు 5000 నుంచి 10000 రూపాయలు, పక్షవాత వ్యాధిగ్రస్తులకు 5000 నుంచి 15000 వరకు వరకు పెంచుతూ మాట తప్పకుండా మెడ తిప్పకుండా పంపిణీ చేస్తున్నామన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం గతంలో 200 రూపాయలు ఉన్న పింఛన్లు 2000 రూపాయలు పెంచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారిదే అన్నారు. ప్రభుత్వంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చే నేపథ్యంలో భాగంగా మెగా డీఎస్సీని నిర్వహించి 16, 385 పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి వివరించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా రద్దు చేశామన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు రాయితీ ధరతో గతంలో ఉన్న అన్న క్యాంటీన్లన్నిటిని పునరుద్ధరించే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేస్తున్నామన్నారు. పేద ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా చేసేందుకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నామని మంత్రి వివరించారు.

## జిల్లాలో 2,21,240 మంది పించన్దారులకు 93.14 కోట్ల రూపాయలు పంపిణీ

-మూడు మాసాల బకాయిలతో కలిపి 150.23 కోట్ల పంపిణీ.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల,జూలై 1:
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో 2,21,240 మందికి పింఛన్దారులకు 93.14 కోట్ల రూపాయలు పింఛన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు సోమవారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం వీధి, నంద్యాల మండలంలోని చాపిరేవుల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ ఏప్రిల్, మే, జూన్ మూడు మాసాల బకాయిలతో కలిపి 150.23 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పింఛన్ల పంపిణీ కోసం మండల గ్రామస్థాయి అధికారులను నియమించి ప్రతి 50 ఇండ్లకు క్లస్టర్ గా మ్యాపింగ్ చేసి ప్రతి ఇంటికి పించర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శనివారం రోజే బ్యాంకుల నుండి నగదును విత్ డ్రా చేసి పింఛన్ల పంపిణీకి



ఇబ్బంది లేకుండా చేశామన్నారు. ప్రస్తుతం ఉన్న వృద్ధాప్య, వితంతువులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, మత్స్యకారులు, ఒంటరి మహిళలు, చర్మకారులు, హిజ్రాలు, డప్పు కళాకారులు, రంగస్థల కళాకారుల పెన్షన్లను నెలకు 3000 నుండి 4000 రూపాయలకు ప్రభుత్వం పెంచిందన్నారు. అలాగే ఏప్రిల్ మాసం నుండి వికలాంగులు, బహుళ వైకల్యం ఉన్న కుష్టి వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్లు 3000 రూపాయల నుండి 6000 లకు, పూర్తిస్థాయి వికలాంగులకు ఇస్తున్న పెన్షన్ 5000 నుండి 15000 రూపాయలకు పెంచామన్నారు. దీర్ఘకాలిక



వ్యాధులతో బాధపడుతున్న, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి, డయాలసిస్ స్టేజికి ముందున్న వ్యాధిగ్రస్తులకు 5000 నుండి 10000 రూపాయల వరకు పెంచుతూ పింఛన్ పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లావ్యాప్తంగా 1,14,039 మంది లబ్ధిదారులకు వృద్ధాప్య పింఛన్లు, 67,736 మందికి వితంతు పింఛన్లు, 4,286 మందికి ఒంటరి మహిళా పింఛన్లు, 2,919 మందికి డప్పు కళాకారుల పింఛన్లు, 2,421 మందికి చర్మకారుల పింఛన్లు, 26,185 మందికి వికలాంగుల పింఛన్లు, తదితర కేటగిరీలకు చెందిన ఇతర లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశామన్నారు.

## మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించండి.

-జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల,జూలై 01:
పనిచేసే ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులను నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటనరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం కరపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్వో పద్మజ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడీ నిర్మల తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ, మండల, గ్రామస్థాయిలో కార్యాలయాలయలో పదిమంది మహిళలకు మించి ఒకే చోట పని చేస్తుంటే సంబంధిత శాఖలో ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీని ఏర్పాటు చేసి మంగళవారం సాయంత్రం లోపుగా నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఒకవేళ కమిటీనీ ఏర్పాటు చేయకపోతే 50వేల రూపాయలు అపరాధ రుసుము కూడా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రవేట్ సెక్టార్లు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హెూమ్లు, పరిశ్రమలు, క్రీడా సంస్థలు, హాస్పిటల్స్, విద్యాసంస్థలు, కార్పొరేషన్లు, స్వయం ఉపాధిలో మరి ఏ ఇతర పని చేసిన ప్రదేశమైన పదిమంది కంటే తక్కువగా ఉన్న సరే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారందరిపై లైంగిక వేధింపుల చట్టం వర్తిస్తుందన్నారు. లోకల్ కంప్లైంట్ కమిటీ జిల్లా స్థాయిలో ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేస్తూ లైంగిక వేధింపులకు గురి అయితే లోకల్ కంప్లైంట్ కమిటీ ద్వారా పరిష్కారం చేస్తామన్నారు.

## ఉచిత చెవి ముక్కు గొంతు చర్మ వ్యాధుల శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్




ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 01:
నంద్యాల పట్టణంలో స్థానిక సంజీవనగర్ గేట్ నందు తిరుమల పునీత్ చెవి ముక్కు గొంతు హాస్పటల్ నిర్వాహకులు అనిల్ కుమార్ వారి తండ్రి డాక్టర్ సత్యనారాయణ జ్ఞాపకార్థం ఈరోజు ఉచిత చెవి ముక్కు గొంతు చర్మ వ్యాధుల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాజీ మంత్రివర్యులు ఏరాసు ప్రతాపరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ , ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ వసుధ , ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ అనిల్ %శ్రీ%, డాక్టర్ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. నంద్యాలలో ఉచిత చెవి ముక్కు గొంతు చర్మ వ్యాధుల శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం అని చాలామంది నిరుపేదలు ఇలాంటి ఉచిత శిబిరాల ద్వారా వారి సమస్యలను తీర్చుకునే అవకాశం ఉంటుందన్నారు . అంతేకాకుండా నంద్యాల పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఫరూక్ ని డాక్టర్స్ ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం రోటరీ క్లబ్ తరుపున డాక్టర్స్ డే సన్మానాన్ని డాక్టర్ సౌజన్య కి , ఆడిటర్స్ డే సందర్భంగా ఆడిటర్ భరత్ కు మంత్రివర్యులు ఫరూక్ చేతుల మీదుగా సత్కరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్సీ మోహన్ రెడ్డి , రోటరీ మాజీ గవర్నర్లు కందుకూరి రామలింగారెడ్డి , చిన్నపరెడ్డి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అవ్వ తాతల కళ్ళలో ఆనందం కోసమే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 01:
నంద్యాల పట్టణంలోని ఒకటో వార్డు నందు కౌన్సిలర్ పిచ్చుక నాగార్జున ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం నింపడం కోసం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జూలై 1వ తేదీ సోమవారం ఉదయం 6 గంటలకు సచివాలయ ఉద్యోగులతో పింఛలను పంపిణీ చేయడం జరిగింది. కౌన్సిలర్ నాగార్జున పిలుపుమేరకు ఒకటో వార్డులోని టిడిపి నాయకులు కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇంటి దగ్గరే పించలన అందిస్తూ పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా సచివాలయ ఉద్యోగులు మరియు లబ్ధిదారులతో ఒకటో వార్డు మాతమ్మ కర్రెమ్మ దేవాలయందగ్గర టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోలకు పాలాభిషేకం చేయడం జరిగింది. సచివాలయ ఉద్యోగులు మరియు పింఛన్దారులు ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# అతిసార వ్యాధిని అరికడదాం

## -రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 1: ప్రాణాంతకమైన అతిసార వ్యాధిని అరికట్టేందుకు ప్రజలలో విస్తృత అవగాహన తీసుకురావాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణంలోని డేనియల్ పురంలోని సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాలలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు, మాజీ న్యాయశాఖ మంత్రి ప్రతాప రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అతిసార వ్యాధి ద్వారా సంభవించే



మరణాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం డయేరియా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. జులై 1 నుండి ఆగస్టు 31వ తేదీ వరకు అతిసారా వ్యాధిపై విస్తృతస్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రణాళిక బద్ధంగా చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి అతిసారా వ్యాధి పట్ల మరియు ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేసే విధానంపై అవగాహన కల్పిస్తారన్నారు. స్టాప్ డయేరియా కార్యక్రమం రెండు నెలలు జరుగుతుందని, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా డయేరియాతో మరణాలు సంభవించకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ అతిసారా వ్యాధి నివారణలో వైద్య సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్, ఐసిడిఎస్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పరిసరాలను, మురికి కాలువలను, తాగునీటి ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు ప్రతిరోజు క్లోరినేట్ చేసిన నీటిని సరఫరా చేయాలన్నారు. అతిసార వ్యాధి ఎలా వస్తుంది, నివారణ, ఓఆర్ఎస్ ద్రావణం ఉపయోగించే విధానం తదితరాల అన్నింటిపై అవగాహన కల్పించాలన్నారు. 0-05 సంవత్సరాలలోపు పిల్లల తల్లిదండ్రులకు డయేరియా లక్షణాలపై పూర్తి అవగాహన తీసుకురావాలన్నారు. పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత కూడా పాటించి శుద్ధమైన నీటిని మాత్రమే సేవించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ జప్రూళ్ళ, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను నాణ్యతతో పరిష్కరించండి

## -పిజిఆర్ఎస్ కు 104 వినతులు. -జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 01: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పద్మజ అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ఈ కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సీరియస్ గా తీసుకొని నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. తమ పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలన్నారు.

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ సమస్యలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి ఫిర్యాదుదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని సూచించారు. బడ్జెట్ తో కూడిన సమస్యల మినహా పరిష్కరించదగ్గ సమస్యలను



ఏ మాత్రం జాప్యం చేయకుండా వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పరిష్కారం కాని సమస్యలకు సవివరమైన కారణాలు తెలుపుతూ ఎండార్స్మెంట్ ఇచ్చి విశదీకరించాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలని జేసీ సూచించారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

### ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు

1) నందికొట్కూరు మండలం ఎ బీ ఏం పాలెం కాపురస్తురాలు రాణి పుష్ప లీలా తనకు గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 262 లో 0.72 ఎకరాల భూమి ఉన్నదినీ పక్క పొలం వారు 20 సెంట్ల భూమిని ఆక్రమించుకుని సాగు చేస్తున్నారని... అడిగితేమాపై దౌర్జ్యానికి పాల్పడుతున్నారని సంబంధిత పొలాన్ని పరిశీలించి ఆన్లైన్ లో పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు



దరఖాస్తును సమర్పించుకున్నారు.

2) నంద్యాల జిల్లాలోని వైద్య కళాశాల మరియు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రులలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ షిఫ్ట్ కంట్రోల్ సిబ్బందికి ఆయా కాంట్రాక్ట్ ఏజెన్సీలు నెలల తరబడి వేతన బకాయిలు, పీఎఫ్, ఇ.యస్.ఐ చెల్లింపులు సక్రమంగా చెల్లించట్లేదని... మా సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు ను సమర్పించుకున్నారు.

3) డోన్ పట్టణానికి చెందిన సయ్యద్ హుస్సేన్ తాను హెచ్ఐవి వ్యాధిగ్రస్థుడనని ఖరీదైన మందులు వాడటంతో కుటుంబ పోషణ భారంగా ఉందని... పెన్షన్ స్కీమ్ కింద పెన్షన్ ఇప్పించగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 104 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ఎల్ఐసి లో నూతన నియామకాలు తక్షణం చేపట్టాలి

## -సిబ్బంది నిరసన ప్రదర్శనలో యూనియన్ కార్యదర్శి ఏ రమేష్ బాబు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 01: ఎల్ఐసి లో దేశవ్యాప్తంగా 2,700 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఏ. రమేష్ బాబు, డిమాండ్ చేశారు చేశారు. పని భారం ఉందని, పాలసీ సేవల్ని మరింత సంతృప్తికర స్థాయిలో అందించేందుకు నూతన నియామకాల అవసరం ఉందని ఒకవైపు అంగీకరిస్తూనే, ఇంతవరకు యాజమాన్యం ఆ దిశలో అడుగులు వేయకపోవడం బాధాకరమని అన్నారు. అధికారుల స్థాయిలో క్రమం తప్పకుండా రిక్రూట్మెంట్ జరుగుతోందని ఆయన గుర్తు చేశారు.



మరి 3,4 తరగతుల సిబ్బంది నియామకాల్లో ఈ నిర్లిప్తత, వివక్షత దేనికని ఆయన ప్రశ్నించారు.అలాగే, 80 శాతం సిబ్బంది సభ్యులుగా ఉన్న తమ యూనియన్ 'ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్' తక్షణం అధికారిక గుర్తింపు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు సీనియర్ డివిజనల్ మేనేజర్ జీకే ఆర్ వి రవికుమార్ కి మెమొరాండం సమర్పించామని, దీనినే ఎల్ఐసి చైర్ పర్సన్ కి కూడా పంపుతున్నట్లు ఏ. రమేష్ బాబు, వెల్లడించారు. అంతకుముందు, యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవాల్లో భాగంగా అధ్యక్షుడు డి. హరిప్రియ సంఘం పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ. వెంకటరాముడు, ఎం వి శేషగిరిరావు ఏ .భువనేంద్ర ఆర్.ఎస్.ఎల్ .రంగారావు , కే. శ్రీనివాస్ కుమార్ఆఫీసు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# పేదలకు భరోసా కల్పించడమే సిఎం చంద్రబాబు ధ్యేయం.

## పింఛన్లు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



ఆంధ్ర ప్రగతి పగిడాల జులై 01: నిరుపేద, బడుగు వర్గాలకు భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్యేయం అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు, కొణిదేల గ్రామాల్లో వృద్దులు, వితంతు, దివ్యాంగులు, తదితర లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎన్టీర్ భరోసా పింఛన్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా బైరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో పేదల ప్రభుత్వం ఏర్పడిందని, అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బిజెపి సంకిర్ణ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమాన దృష్టితో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని బైరెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 01: నేడు జాతీయ డాక్టర్స్ డే ,జాతీయ తపాలా ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అధ్యక్షులు దాసరి చింతలయ్య అధికార ప్రతినిధి ఊకోటు వాసు సంయుక్త మూగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పోస్టల్ శాఖ లో 35సంవత్సరం లు పోస్ట్ మెన్ గా హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు పోస్ట్ ఆఫీస్ ర్ గా సేవలు అందించిన మేకల ఆనందరావ్ ని కాంగ్రెస్ పార్టీ కండువా %ఉ%పూలమాల వేసి సత్కరించారు వారు మాట్లాడు తూ అన్నాడు కార్డు ఇంగ్లాండ్ కవర్ మణి యార్డ్ అనే వి ప్రతి మారు ములం పల్లెలకు పోస్టు ద్వారా ప్రజలకు చేరేవి రాను రాను అవి కనుమరుగయ్యేఇప్పుడు ఫోను పే సౌ కార్యాలు కల్పించి న్నారు అన్నారు తరువాత శ్రీకర్ ఆసుపత్రి యందు డాక్టర్ విజయ బాబు ని డాక్టర్ జావీద్ ని సాలువ తో సత్కరించి స్వీట్ లు పంచి వారు మాట్లాడు తు సమాజం లో భగవంతుడు తరువాత డాక్టర్ దేవుని తో సమానం అని కొరోనా టైమ్ లో డాక్టర్ వారి ప్రాణాలు పణంగా పెట్టి ప్రజల ను కాపాడారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ్య రాష్ట్ర అధికారప్రతినిధి ఉకొట్టు వాసు ఉపాధ్యక్షులు ఆనందరావ్ మైనారిటీ నాయకులు చాబోలు సలాం రత్న మయ్య నాగేశ్వరావు మొదలగు వారు పాలుగోన్నారు.

# అమరావతి నిర్మాణానికి పింఛన్ సొమ్ము 10వేలు విరాళంగా ఇచ్చిన దివ్యాంగుడు ముకేష్.

ఆంధ్ర ప్రగతి మంగళగిరి జూలై 01: మంగళగిరి నియోజకవర్గంలోని ముకేష్ అనేదివ్యాంగుడు చేసిన పని వైరల్గా మారుతోంది. తనకు వచ్చిన పింఛన్లో పదివేల రూపాయలను ప్రభుత్వానికి విరాళంగా ప్రకటించాడు. ఆ డబ్బులను అమరావతి నిర్మాణానికి ఖర్చు పెట్టాలని రిక్వస్ట్ పెట్టుకున్నాడు ముకేష్. చూపు లేని ముకేష్కు ప్రభుత్వం పదివేల రూపాయల పింఛన్ అందించింది. ఆ డబ్బులను బ్యాంకులో వేసిన ముకేష్ చెక్ రూపంలో మళ్లీ ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశాడు. అమరావతి నిర్మాణం పూర్తైతే డిగ్రీ పూర్తి చేసి ఖాళీగా ఉండే తన లాంటి వారికి ఉద్యోగాలు లభిస్తాయిని అభిప్రాయపడ్డారు.

ముకేష్ చేసిన పని తన మనసుకు ఎంతగానో హత్తుకుందున్నారు మంగళగిరి ఎమ్మెల్యే మంత్రి నారా లోకేష్. ట్విటర్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించిన లోకేష్... ముకేష్ చర్య తనతోపాటు ఎంతోమందిని కదలించిందన్నారు. ఇది ప్రజల స్ఫూర్తికి డ్రైవింగ్ ఫోర్స్గా పని చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలా నగుదును విరాళంగా ఇచ్చిన ముకేష్కు లోకేష్ థాంక్స్ చెప్పారు. ఆయన్ని చూస్తే చాలా గర్వంగా ఉందన్నారు.